CIVIL SERVICES (MAIN) EXAM- 2023

SKYC-B-TLG

# తెలుగు / TELUGU

## పేపరు II / Paper II

## (సాహిత్యం) / (LITERATURE)

| | |
|---|---|
| నిర్ణీత సమయం : **మూడు** గంటలు<br>*Time Allowed : **Three Hours*** | గరిష్ఠ మార్కులు : **250**<br>*Maximum Marks : **250*** |

### ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

***ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :***

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

**ఒకటి, ఐదు** ప్రశ్నలు తప్పనిసరి మిగిలిన వాటిలో ఏ **మూడిటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

*Word limit in questions, wherever specified, should be adhered to.*

*Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

## SECTION A

**Q1. ఈ క్రింది ఐదు పద్యాలకు సూచించిన విధంగా 150 పదాలకు మించకుండా సమాధానాలు రాయండి :** *10×5=50*

(a) కింది పద్యంలోని ఆపత్కాల మనస్తత్వ చిత్రణను విశ్లేషణ చేయండి : *10*

'తడయక పుట్టినాఁడ తల్లిచేఁదండ్రిచేవిడువఁ
బడితి నిప్పుడు పతిచేతను విడువఁబడియెద నోక్కో !
నుడువులు వేయునింకేల ? యిప్పాటి నోములు తొల్లి
కడఁగి నోఁచితిని గాకేమి' యనుచును గందెడెందమున.

(b) కింది పద్యంలోని రసధ్వనిని, భావశిల్పాన్ని వ్యాఖ్యానించండి : *10*

పాండవ కౌరవుల్ గలసి పాలును నీరునుబోలెనెమ్మి మై
నుండఁగ దుష్టచేష్టల సుయోధనుఁడింతలు సేసి నాతఁడో
క్కండ కులక్షయంబునకుఁగారాణ మండ్రదిదప్పదైన నీ
వొండన నేల యా బిరుదువోసిన యంతయుఁదీర్పు నేర్పునన్

(c) కింది పద్యంలోని అలంకార విశేషాలను వివరించండి : *10*

కలిముఖుడుం గుమారుడు వికారపుజేతల ముద్దు సూపుచు
న్గురువుల వాఱుచున్సరిగ గుట్టలుదాటుచు, జన్మదోయితో
శిరములు రాయుచుం గబరిచేర్చిన చంద్రుని బట్టి తీయగా
గరములచాప నవ్వెడు జగమ్ముల తల్లి శుభంబు లేవుతన్

(d) కింది పద్యంలోని సంభాషణా వైచిత్రిని వివరించండి : *10*

వరునకు నెద్దియింపది సువర్తనగాఁగఁ దదప్రియం బస
చ్చరితము గాఁగఁ నెన్నుదు నిసర్గము నాకిది తూనిరాద యీ
శ్వరుడును వేదమున్ గురుఁడు సర్వము భర్తయ యెదదాజ్ఞను
స్థిరమతిఁ జేయుచున్ విధినిషేధము లెవ్విముఁ గై కోనం దుదిన్

(e) కింది పద్యంలోని భక్తి నవవిధ భక్తులలో ఏ కోవకు చెందుతుంది విశ్లేషించండి : *10*

నీచువాసనతో మత్స్యావతారాన తిరిగినా, కొండను వీపున భరించు
కూర్మమునైనా వరాహమై
తుంగ కాయలను తినుచున్నా, వామనుడవై బలిని దేహి యన్నా
పరశురాముడవై నీవిల్లు
రామునకిచ్చినా, రాముడవై అరణ్యముల తిరిగినా, బల రాముడవై
సురాపాన చిత్తుడవైనా, బుద్ధు
డిగా జడత్వముపొందినా, కల్కిగా అశ్వము నదిరోహించినా నేనునిన్ను
విడువను, నీవు నన్ను కాచియే తీర వలెను

**కింది ప్రశ్నలలో మొదటి రెండింటికి వ్యాసరూప సమాధానములను మూడవ ప్రశ్నకు సంక్షిప్త సమాధానములను రాయండి :**

**Q2.** (a) శ్రీకృష్ణ రాయభారం కథను నేటి భారత విదేశీ రాయబారాలకు అనువర్తించండి ? *20*

(b) సుగాత్రీ శాలీనుల దాంపత్య జీవనంలోని ఒడిదుడుకులను సరిజేసుకున్న తీరును పింగళిసూరన నేర్పు మీర కవిత్వీకరించిన తీరుతో విశదపరచండి ? *20*

(c) 'ఆంధ్ర నాయక శతకం' ఆధారంగా శ్రీ కాకుళాంధ్ర చరిత్రను వెలికి తీయండి ? *10*

**Q3.** (a) దుష్యంతుని చరిత్ర పాఠం ఆధారంగా శకుంతల మూర్తిమత్వాన్ని విపులీకరించండి. *20*

(b) గుణనిధి కథాంశాన్ని నేటియువత పోకడలతో విశదపరచండి. *20*

(c) కళాపూర్ణోదయమునామ సార్థక్యాన్ని చర్చించండి ? *10*

**Q4.** (a) మొల్ల రామాయణం అవతారికా పద్యాలలోని వస్తువైశిష్ట్యాన్ని వివరించండి. *20*

(b) దుశ్యంతోపాఖ్యానంలో దర్శించిన నానారుచిరార్థసూక్తినిధిత్వాన్ని వివరించండి ? *20*

(c) గుణనిధి కథలోని కౌటుంబిక తాత్త్విక కోకాన్ని పరిశీలించండి ? *10*

## SECTION B

**Q5. ఈ క్రింది కవితా భాగాలకు అడిగిన రీతిలో 150 పదాలకు మించకుండా సమాధానాలు రాయండి :** *10×5=50*

(a) తానే ప్రకృతిగా ప్రకృతేతానుగా తాదాత్మ్యం చెంది రచన చేసిన కవి తాత్త్వికతను ఆవిష్కరించండి : *10*

పక్షినయ్యెదఁ జిన్నిబుఋక్షమయ్యెదను
మధువ మయ్యెదఁ జంద మామ నయ్యెదను
మేఘ మయ్యెదఁ వింతమెఱపు నయ్యెదను
అలరు నయ్యెదఁ జిగురాకు నయ్యెదను
పాట నయ్యెదఁ గొండవాగు నయ్యెదను
పవన మయ్యెదఁ వార్ధిభంగ మయ్యెదను
ఏలోకో మెప్పుడో మెటులనో గాని
మాయ మయ్యెద నేను మాఱిపోయెదను

(b) కవిదర్శించిన 'నేటి ఆవేదన–రేపటి సాభాగ్య' వ్యవస్థలను పరిచయం చేయండి : *10*

కావున – లోకపు టన్యాయాలూ
కాల్చే ఆకలి, కూల్చేవేదన,
దారిద్ర్యాలూ, దౌర్జన్యాలూ
పరిష్కరించే, బహిష్కరించే
బాటలు తీస్తూ, పాటలువ్రాస్తూ
నాలో కదిలే నవ్య కవిత్వం
కార్మిక లోకపు కల్యాణానికి,
శ్రామిక లోకపు సాభాగ్యానికి
సమర్పణంగా, సమర్చనంగా

(c) కింది పద్యంలోని సాంస్కృతిక భావచిత్రాల దృశ్యాలను వివరించండి ? *10*

అన్నదర్మాతిధాయారబ్ధములు రెడ్ల
భువి వంటశాలలో బొగలటంచు
అచట శ్రీనాథ కావ్య శ్రోతలగు మాకుఁ
మఱచిన పందిళ్ళ పఱపులంచు
కొండ కొమ్ములఁ దీర్చికొని నిల్చియున్నయాం
ధ్ర భటాళి వీరగంధాలటంచు
ఉత్సవాగత జనమ్మొఱిఁగి పోఁగొండకొ
మ్ములఁ దొంగి కనురెడ యుగుదలనుచు
మున్ను గుట్టాల దూకించు కొన్నచోట
నడు గడుగునందుఁ బాతంబులైన మాకు
నప్పుడప్పుడు తలలెత్తి నంత కొండ
కొసల మబ్బులు పొరపెట్టి విసరులాడు

(d) కింది పద్యంలోని తెలుగుప్రాంత వైభవంలోని పలుకోణాలను గుర్తించి వివరించండి : *10*

పరదాపద్ధతి మాన్పిరో సిరికిఁగుప్పల్ వోసియంగల్ల యం
దురుమాణిక్యము లమ్మినారచట మున్నోపక్షిణీ మూరురా
యర గండండు మహీంద్ర వైభవమతో నాంధ్రక్ష్మాతుండలి
న్బరిపాలించిన నాఁటి పెంపును దలంపన్ మేను గంపించెడిన్

(e) కింది పంక్తుల్లోని శ్లేషను వివరించండి : *10*

ముక్త భూషణయైవి
ముక్తేతరాలంకరణ యై
నర్తించు లకుమ నా
నరవరుడు చూచె అనిమిషుడై

**కింది ప్రశ్నలలో మొదటి రెండింటికి వ్యాసరూప సమాధానములను మూడవ ప్రశ్నకు సంక్షిప్త సమాధానమును రాయండి :**

**Q6.** (a) దళిత సంఘటిత శక్తికి మూలం : గబ్బిలం – చర్చించండి ? *20*

(b) గురజాడ తనకథానికల్లో బలంగా నాటిన ఆధునిక పునాదుల్ని విశ్లేషించండి. *20*

(c) విశ్వనాథవారు దర్శించిన ఆంధ్రుల చారిత్రక ప్రశస్తిని తెలపండి ? *10*

**Q7.** (a) మార్క్సిజం దృక్పథానికి అభ్యుదయ మార్గం : మహాప్రస్థానం – చర్చించండి. *20*

(b) కనుపర్తి వరలక్ష్మమ్మ శారద లేఖలు సంఘ చైతన్యానికి పునాదులు చర్చించండి ? *20*

(c) ఎన్.జి.వో. నాటకంలోని మధ్యతరగతి జీవన విధానాన్ని సమీక్షించండి ? *10*

**Q8.** (a) కృష్ణశాస్త్రి ఆత్మాశ్రయ ఆంతర్యాన్ని భావ కవిత్వ లక్షణాలతో సమన్వయించండి ? *20*

(b) 'ద్వైధీభావ లక్షణాలతో మనిషి మనుగడ సాధ్యంకాదు' అన్న రావిశాస్త్రి అభిప్రాయాన్ని 'అల్పజీవి నవల' ఆధారంగా నిరూపించండి ? *20*

(c) కర్పూర వసంతరాయలు లోని శృంగార, వీర రసౌచిత్యాన్ని విశదీకరించండి ? *10*